**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 26, 2016.

## విప్లవానికి మారుపేరు కాస్ట్రో
## ఆయన సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా అమలు చేస్తాం
## సింగపూర్ నిరంకుశత్వాన్ని ఎపిలో అమలు చేయాలన్నదే సిఎం యత్నం

**– రాష్ట్ర కార్యదర్శి పి.మధు**

విప్లవానికి మారు పేరు పైడల్ కాస్ట్రో అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. క్యూబా మాజీ అధ్యక్షులు ఫైడరల్ కాస్ట్రో సంతాపసభ శనివారం సాయంత్రం మాకినేని బవసపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. కాస్ట్రో చిత్రపటానికి పూలమాలవేసి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ అంతర్జాతీయ కమ్యూనిష్టు ఉధ్యమానికి కాస్ట్రో మృతి తీరని లోటని అన్నారు. క్యూబాలో బటిస్టాకు వ్యతిరేకంగా జరిపిన పోరాటం ఎన్నటికీ మరువలేదని అన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉధ్యమంలో చాలా తీవ్రమైన మార్పులస్తున్న తరుణంలో సోషలిస్టు ఆర్ధిక వ్యవస్థను నిర్మించడం ఎలా అనే సమస్య తలెత్తినప్పుడు క్యూబా ఆచరించిన విధానాలే ఆచరణాత్మకంగా ఉన్నాయన్నారు. క్యూబాలో అనుసరించిన కమ్యూనిస్టు పద్ధతులు మనకు ఆదర్శనీయమన్నారు. ప్రపంచానికి పెద్దన్నల్లా ఫోజు పెడుతున్న అమెరికాను పక్కనే ఉండి శాసించిన ధీశాలి కాస్ట్రో అని తెలిపారు. క్యూబాను నాశనం చేసేందుకు ఎన్ని కుయుక్తులు పన్నినా వాటిని తిప్పికొట్టారని, అటువంటి గొప్ప విప్లవ యోధుడి మృతి ప్రపంచానికి తీరనిలోటని పేర్కొన్నారు. సమతాపార్టీ జాతీయ నాయకులు వి.వి.కృష్ణారావు మాట్లాడుతూ విప్లవకారులకు కాస్ట్రో ఆదర్శనీయులని తెలిపారు. క్యూబా చిన్నదేశమైనప్పటికీ సామ్రాజ్యవాదాన్ని ధీటుగా ఎదుర్కొన్నారని తెలిపారు. 100 సార్లు కాస్ట్రోను హత్య చేసేందుకు అమెరికా కుట్ర పన్నిందనీ అయినా ధైర్యంతో ముందుకెళ్లారని తెలిపారు. సైనికంగానూ, ఆర్థికంగానూ ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనక్కు తగ్గలేదని, కాస్ట్రో స్ఫూర్తితో క్యూబన్ ప్రజలు విప్లవ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో క్యూబా ప్రజలు కాస్ట్రో నాయకత్వాన్ని అత్యంత ధైర్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ విప్లవానికి ధృవతారగా ఎదిగిన వ్యక్తి కాస్ట్రోఅని తెలిపారు. ప్రజాశక్తి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచేందుకు కాస్ట్రో అనుసరించిన విధానాలు ఇప్పటికీ ఆదర్శనీయకంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలతో నిరంతరం ఆయనుకున్న సత్సంబంధాలే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాయని వివరించారు. ఆయన విజయంలో అదే కీలకంగా మారిందన్నారు. సామాన్య ప్రజలను మిలటరీగా మార్చి సోషలిజాన్ని ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. క్యూబాకు చెందిన వైద్యులు ప్రపంచంలో 58 దేశాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. ఎంబివికె బాధ్యులు పి.మురళీకృష్ణ మాట్లాడుతూ నూతన ఉత్తేజానికి కాస్ట్రో మారుపేరన్నారు. క్యూబాలో సగటు ఆయుర్ధాయం 79 సంవత్సరాలుగా ఉందని, దీనికి కాస్ట్రో అనుసరించిన విధానాలే కారణమని తెలిపారు. ఈ సమావేశంలో బి.ఆర్.తులసీరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, సిపిఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శి డి.వి.కృష్ణ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, వంగల సుబ్బారావు తదితరులు మాట్లాడారు.

J. Prabhakar

**(జె.ప్రభాకర్)**

ఆఫీసు కార్యదర్శి